క్లుప్తంగా

నేటి నుంచి కాశిరెడ్డినాయన ఆశ్రమంలో ఆరాధనోత్సవాలు


కాశిరెడ్డినాయన

డోన్ : మండలంలోని ఓబులాపురం మిట్ట వద్ద వెలసిన కాశిరెడ్డినాయన ఆశ్రమం 18వ ఆరాధన ఉత్సవాలు శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ నాయకుడు,కమిటీ గౌరవాధ్యక్షుడు ఆర్‌ఈ రాజవర్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం కాశిరెడ్డినాయన మూలవిరాట్‌కు మంత్రపుష్ప పూజ, మంగళహారతి, అభిషేక మహార్చనలు నిర్వహిస్తామన్నారు. రాత్రి హం సేనన్న ఆధ్వర్యంలో నిర్వహించే చెక్కభజన బృందానికి దేవరబండ సర్పంచ్ పద్మావతి, ఎంపీటీసీ సభ్యురాలు రూ.15వేలు అందజేస్తారన్నారు. అనంతరం ఆశ్రమ ఆవరణలో పోతు లూరి వీరబ్రహ్మేంద్రస్వామి నాటక ప్రదర్శన ఉంటుందన్నారు. 11వ తేదీ ఉదయం నిర్వహించే బండలాగుడు పోటీల్లో విజేత వృషభాల యాజమాన్యాలకు దాతల సహకారంతో నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

ఘనంగా వన్నూర్ వలి స్వామి గంధం


హజరత్ వన్నూర్ వలీస్వామి గంధం మహోత్సవ దృశ్యం

బేతంచెర్ల: మండల పరిధిలోని కొలుములపల్లె గ్రామస్తుల ఆరాధ్య దైవంగా వెలుగొందుతున్న హజరత్ వన్నూర్ వలీస్వామి గంధం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. దర్గా నిర్వాహకులు ముల్లా వన్నూర్ బాషా ఇంటి నుంచి మేళతాళాలు, భక్త జన సందోహం మధ్య గంధంతో దర్గా చేరుకున్నారు. స్వామివారికి గంధం సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన భక్తులు దర్గాను దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

వైఎస్సార్ కల్యాణమస్తు పథకానికి ఎంపిక

కొలిమిగుండ్ల: వైఎస్సార్ కల్యాణ మస్తు పథకానికి తుమ్మలపెంట ఎస్సీ కాలనీకి చెందిన అనురాధ ఎంపిక అయ్యిందని ఎంపీడీఓ సుబ్బరాజు గురువారం తెలిపారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం వైఎస్సార్ కల్యాణ మస్తు, షాదీతోఫా పథకాలను ప్రారంభించనున్నారని చెప్పారు. మండలంలో నలుగురు దరఖాస్తు చేసుకోగా ఫీల్డ్ వెరిఫికేషన్‌లో ముగ్గురు అనర్హులుగా తేలారన్నారు. తుమ్మలపెంటకు చెందిన అనురాధకు కల్యాణ మస్తు కింద లక్ష రూపాయలు జమ అవుతుందన్నారు. ఈ పథకాలకు వివాహం చేసుకున్న 60 రోజుల్లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

17 నుంచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని పెట్నికోట సమీపంలోని గుండుమల్లేశ్వరస్వామి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 17 నుంచి జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు ఉదయ్‌భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 16 తేదీ లోగా క్రీడాకారులు రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కబడ్డీ విజేతలకు వరసగా రూ.20వేలు, రూ.15వేలు, రూ10వేలు, రూ8వేలు చొప్పున నగదు బహుమతులు అందిస్తున్నట్లు చెప్పారు. అలాగే బాల్ బాడ్మింటన్ విజేతలకు వరుసగా రూ.15వేలు, రూ10వేలు, రూ.8వేలు, రూ.6వేలు అందజేస్తామన్నారు. క్రీడాకారులకు ఎర్రబోతుల సోదరుల ఆధ్వర్యంలో భోజన సౌకర్యం ఏర్పాటు చేశామని తెలిపారు.

సీసీ కుటుంబానికి రూ. 3.36లక్షల సాయం

బేతంచెర్ల: పట్టణంలోని దుర్గాపేట కాలనీకి చెందిన మిద్దె మద్దిలేటి(43) అవుకు వైకేపీ సీసీగా పనిచేస్తూ బుధవారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు గురువారం మద్దిలేటి మృత దేహానికి వైకేపీ పీఎం డేగలయ్య, సీసీల ఉమ్మడి జిల్లా యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణుడు, రవి కుమార్, జిల్లా ఏపీఎం అయ్యన్న, సీసీలు, అకౌంటెంట్లు, వీఓఏలు పూలమాలలు నివాళులర్పించారు. మృతుని కుటుంబానికి రూ.3.36 లక్షలు ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. యూనియన్‌లో ఉద్యోగి చనిపోయినప్పుడు తోటి ఉద్యోగుల ఫండ్ నుంచి కుటుంబానికి భరోసాగా సాయం అందజేస్తున్నట్లు నాయకులు తెలిపారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

బేతంచెర్ల: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ వెంగన్న తెలిపారు. ఆయా శాఖల అధికారులు తమతమ నివేదికలతో హాజరు కావాలన్నారు. సర్పంచ్‌లు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు ఈ సమావేశానికి తప్పక హాజరు కావాలని సూచించారు.

బావులకు పూర్వ వైభవం వచ్చేనా!


సీతారామాపురంలో నిరుపయోగంగా చేదుడు బావి

బేతంచెర్ల : పురాతన బావులు నిరుపయోగంగా మారాయి. నాడు ప్రజల దాహార్తిని తీర్చిన చేదుడు బావులు నేడు చెట్లు, చెత్తచెదారం మధ్య దర్శనమిస్తున్నాయి. చరిత్రకు ఆనవాలుగా ఉన్న ఈ బావులను ఎవరూ పట్టించుకోకపోవడంతో అప్పట్లో కళకళలాడిన బావులు ఇప్పుడు వెలవెలపోతూ శిథిలావస్థకు చేరాయి. పూర్వం ప్రజల నీటి అవసరాలు తీర్చే చేదుడు బావులు, దిగుడు మెట్ల బావులకు ఎంతో చరిత్ర ఉండేది. రాజుల కాలంలో సుందరంగా నిర్మించిన బావుల కట్టడాలు నేటికీ చెక్కుచెదరలేదు. నీటి అవసరాలను తీర్చే బావులను పండగల పూట పూజించేవారు గ్రామీణులు. వర్షాభావ పరిస్థితుల మూలంగా భూగర్భ జలాలు ఇంకిపోవడం...విద్యుత్ సౌకర్యంతో కూడిన బోరు బావులుబోరుబావులు అందుబాటులోకి రావడం ... జనం ఆధునికతకు అలవాటుపడడం తదితర కారణాల మూలంగా బావుల సేవలు కనుమరగవుతూ వచ్చాయి. వీటిని కనీసం పట్టించుకునే నాథుడు కరువవ్వడంతో ప్రస్తుతం పాడుబడ్డ బావులుగా నిలిచిపోతున్నాయి. అయితే ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం భూగర్భజలాల పెంపునకు చేపడుతున్న చర్యలు బావులను గుర్తు చేస్తున్నాయి. కుంటలు, చెరువుల్లో పూడికతీత చేయిస్తున్న ప్రభుత్వ తీరును అభినందిస్తున్న గ్రామీణులు పురాతన బావుల్లోనూ పూడిక తీయించి పూర్వ వైభవం తేవాలని కోరుతున్నారు. పూర్వం నుంచి నీటి కష్టాలు తీర్చిన ఈ బావులు ఎప్పటికైనా ఉపయోగపడుతాయంటున్నారు ఆయా గ్రామాల ప్రజలు.


యం పేందేకల్లులో ఆకట్టుకునే రాతి కట్టడంతో నిర్మించిన బావి

ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిషిప్ మేళా

డోన్ టౌన్: స్థానిక ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 13వ తేదీన ఉదయం 9గంటల నుంచి ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిషిప్ మేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రాయపురెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాకు వివిధ కంపెనీలు, ఇండస్ట్రీస్ ప్ర తినిధులు వస్తున్నారని.జిల్లాలో ఐటీఐ పాసైన అ భ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐటీఐ పాసైన ప్రతి విద్యార్థి a ppre nt-i-c-e-r-hi p i nd-i-a.-orf నందు నమోదు చేసుకున్న వారికి ఈ అవకాశం ఉంటుందన్నారు. ఐటీఐ పాసై అప్రెంటిషిప్‌కు రిజిస్ట్రేషన్ నమోదు చేసుకోని వారు డోన్‌ఐటీఐలో సంప్రదించాలని సూచించారు.

పాలసీలు పునరుద్ధరిస్తే వడ్డీలో రాయితీ

డోన్ టౌన్: ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎల్ఐసీ పాలసీదారులు ల్యాప్స్ అయిన పాలసీలను తిరిగి పునరుద్ధరించడం కోసం వడ్డీలో రాయితీలు ఇస్తున్నట్లు డోన్ బ్రాంచి మేనేజర్ రాముడు, అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాసులు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం వారు విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు రెన్యూవల్ ప్రీమియం రెగ్యూలర్‌గా చెల్లించలేక నిలిచిపోయిన వారికి తిరిగి బీమా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశతో అపరాధ వడ్డీలో రాయితీలు ఇస్తున్నట్లు తెలిపారు. వివరాలకు స్థానిక బ్రాంచి కార్యాలయాల్లో సంప్రదించాలన్నారు.

గర్భిణులకు భోజన సౌకర్యం


గర్భిణులకు భోజనం వడ్డిస్తున్న సర్పంచ్ మనోహరమ్మ

ప్యాపిలి: వైద్య పరీక్షల నిమిత్తం పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులకు గార్లదిన్నె సర్పంచ్ సీమ మనోహరమ్మ, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ సీమ సుధాకర్ రెడ్డి గురువారం భోజన సౌకర్యం కల్పించారు. ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ ద్వారా పీహెచ్‌సీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యాధికారిణి నుస్రత్ ఉ జొహర గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వ్యయప్రయాసలతో వచ్చిన గర్భిణులు మధ్యాహ్నం భోజనం చేయకుండానే వారి గ్రామాలకు తిరిగి వెల్తున్నారన్న విషయం తెలుసుకున్న సర్పంచ్ ఈ మేరకు పీహెచ్‌సీలో భోజన వసతి కల్పించారు.

బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం


మంత్రి కొట్టుసత్యనారాయణకు ఆహ్వాన పత్రిక అందజేస్తున్న దృశ్యం

మహానంది: మహానందిలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రావాలని కోరుతూ రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, దేవదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్ హరిజవహర్‌లాల్‌లను ఆహ్వానించారు. మహానంది ఈఓ కాపు చంద్రశేఖర్‌రెడ్డి, ఏఈఓ వై.మధు, వేదపండితులు, అర్చకులు గురువారం విజయవాడ కమిషనర్ కార్యాలయానికి వెళ్లి ఇద్దరికి శ్రీ కామేశ్వరీదేవి, మహానందీశ్వరస్వామివార్ల ప్రసాదాలు, ఆహ్వానపత్రికలు అందించారు. కార్యక్రమంలో వేదపండితులు రవిశంకర అవధాని, ఉప ప్రధానార్చకులు వనిపెంట జనార్దనశర్మ, ముఖ్య అర్చకులు మణికంఠశర్మ పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చుకోవాలి


లబ్ధిదారులతో మాట్లాడుతున్న తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా

కోవెలకుంట్ల: నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా పక్కాగృహాలు మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేసి సొంతింటి కల నెరవేర్చుకోవాలని తహసీల్దార్ పుష్పకుమారి, ఎంపీడీఓ మహబూబ్‌దౌలా సూచించారు. గురువారం మండలంలోని అమడాల, గుళ్లదూర్తి, కలుగొట్ల గ్రామాల్లోని జగనన్న కాలనీల్లో జరుగుతున్న పక్కాగృహాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పక్కాగృహానికి ప్రభుత్వం మూడు విడతల్లో రూ. 1.80 లక్షలతోపాటు ఉచితంగా 20 టన్నుల ఇసుక, రాయితీపై సిమెంట్, గృహ నిర్మాణ సామగ్రి అందజేస్తోందన్నారు. లబ్ధిదారులు సద్వినియోగం చేసుకుని ఉగాది పండగ నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ రాధిక, డిప్యూటీ తహసీల్దార్ చంద్రశేఖర్, ఆర్ఐ ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

గృహసారథులు సమర్థవంతంగా పనిచేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి

ప్యాపిలి: గృహసారథులు సమర్థవంతంగా పని చేసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తమపై ఉంచిన బాధ్యతను నెరవేర్చాలని డోన్ నియోజకవర్గ పరిశీలకులు కోన మురళీధర్ రెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు బోరెడ్డి శ్రీరామిరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మెట్టు వెంకటేశ్వర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ బొర్రా మల్లికార్జునరెడ్డి అన్నారు. మండల పరిధిలోని నేరేడుచెర్ల గ్రామంలో గురువారం గృహసారథులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తుందన్నారు. ప్రతి ఇంటి నుంచి ప్రభుత్వ పథకాల్లో లబ్ధిపొందిన వారు కనీసం ఇద్దరైనా ఉన్నారని తెలిపారు. ఈ నెల 11 నుంచి గృహ సారథులు తమకు కేటాయించిన ఇళ్లకు వలంటీర్లతో కలసి వెళ్లాలని, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడంతో పాటు ఇంటి యజమాని అంగీకారంతో ఇంటికి స్టిక్కర్ అతికించాలన్నారు. టోల్‌ఫ్రీ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇచ్చి పార్టీ సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఒక వేళ అన్ని అర్హతలు ఉన్నప్పటికీ ప్రభుత్వ పథకాల్లో లబ్ధి పొందనివారు ఉంటే అందుకు గల కారణాల గురించి వలంటీర్లతో చర్చించాలన్నారు. అర్హత ఉంటే సంబంధిత అధికారులతో మాట్లాడి వారికి లబ్ధి చేకూరేలా చేయాల్సిన బాధ్యత గృహసారథులదే అన్నారు. కార్యక్రమంలో నేరేడుచెర్ల, బోయిన్ చెర్వుపల్లి సర్పంచులు అనిల్ కుమార్, కొత్తూరు రాముడు, ఎంపీటీసీ లక్ష్మీదేవి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు దిలీప్ చక్రవర్తి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్యాం రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, రామసుబ్బయ్య, తులసిరెడ్డి, దివాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మదర్సా, అంగన్‌వాడీ కేంద్రాలకు స్థలం కేటాయింపు


మున్సిపల్ చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ముస్లిం నాయకులు

డోన్: పట్టణంలోని కొండపేట బీసీ హాస్టల్ ఎదురుగా నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్డి స్థలాన్ని మదర్సాకు కేటాయించాలని స్థానిక ముస్లిం నాయకులు గురువారం మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్‌కు వినతిపత్రం అందజేశారు. స్పందించిన చైర్మన్ ఈ స్థలాన్ని మదర్సాతోపాటు అంగన్‌వాడీ భవన నిర్మాణానికి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, షాదిఖానా కమిటీ అధ్యక్షుడు దస్తగిరి, ముస్లిం పెద్దలు రైల్వే అబ్దుల్లా, ఫారెస్ట్ మౌలాలి, రబ్బాని, క్వాలిటీ అబ్దుల్లా, కలుగొట్ల మాబు, వైఎస్సార్‌సీపీ నాయకుడు పోస్టుపసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంకిరెడ్డిపల్లెలో బైక్ దగ్ధం

కొలిమిగుండ్ల: మండల పరిధిలోని అంకిరెడ్డిపల్లె గీతాశ్రమం సమీపంలోని కాలనీలో ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైక్‌కు గుర్తు తెలియని వ్యక్తులు గురువారం తెల్లవారు జామున నిప్పు పెట్టారు. గ్రామానికి చెందిన పులిచెర్ల లక్ష్మినారాయణరెడ్డి అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో ఉద్యోగం చేస్తున్నాడు. రోజు మాదిరిగానే ఇంటి ముందు బైక్ పార్కింగ్ చేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు బైక్‌లోని పెట్రోల్ తీసి నిప్పు పెట్టడంతో పూర్తిగా కాలిపోయింది. మంటలు చెలరేగి శబ్దం రావడంతో కుటుంబ సభ్యులు బయటకు వచ్చి చూసి నీళ్ల చల్లి మంటలార్పే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే పూర్తిగా కాలిపోయింది. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.

పోషకాహార కిట్ల పంపిణీ


రోగులకు పోషకాహార కిట్‌లు అందిస్తున్న డాక్టర్ విజయ్‌భాస్కర్

డోన్ రూరల్ : మండల పరిధిలోని చిన్నమల్కాపు రం ప్రాథమిక ఆర్యోగ్య కేంద్రంలో గురువారం డోన్ డివిజన్ క్షయ నివారణ అధికారి డాక్టర్ విజ యభాస్కర్ ఆధ్వర్యంలో క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ క్షయ వ్యాధి గ్రస్తులకు ఐ దు వంద రూపయాల విలువ చేసే పోషకాహర కిట్ల ను అందిచామన్నారు. క్షయపై ఎటువంటి సమాచారం కావాలన్నా టీబీ సూపర్‌వైజర్లను కలవాలన్నారు. కార్యక్రమంలో డీపీఎంఓ రామచంద్రారెడ్డి, సూపర్‌వైజర్ ధర్మశేఖర్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిని అమలు చేయాలి

● ఆర్డీఓ వెంకటరెడ్డి


సదస్సులో మాట్లాడుతున్న ఆర్డీఓ వెంకటరెడ్డి

బనగానపల్లెరూరల్: పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీల ఎన్నికల షెడ్యూల్ విడుదల అయినందున రెవెన్యూ ఉద్యోగులు ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అమలు చేయాలని ఆర్డీఓ వెంకటరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక పాదుపు భవనంలో అవుకు, కోవెలకుంట్ల, బనగానపల్లె మండలా తహసీల్దార్లు, వీఆర్‌ఓలకు ఆర్డీఓ ఎన్నికల నియమావళిపై అవగాహన సదస్సు నిర్వహించారు. కల్పించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వెంకటరెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు రాజకీయ పార్టీలకు సంబంధించిన సభలు, సమావేశాలకు దూరంగా ఉండాలని సూచించారు. రాజకీయ సభలకు ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆవరణాల్లో అనుమతి ఇవ్వకూడదన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయాల్లో రాజకీయ నాయకుల ఫోటోలు కనిపించకుండా ఎన్నికల కోడ్‌ను తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ మార్చి 16వ తేదీ వరకు అమలులో ఉంటుందన్నారు. ఎన్నికలకు 10 రోజులు ముందుగా దరఖాస్తూ చేసుకున్న ప్రతి ఓటరుకు ఓటు హక్కు కల్పించనున్నట్లు ఆయన తెలిపారు. కోడ్ ఉల్లంఘించేవారిపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దా ర్లు శ్రీనివాసులు, పుష్ప కుమారి, ఆర్ఐలు, డిప్యూటీ తహసీల్దార్లు, నియోజకవర్గ ఎన్నికల డిప్యూ టీ తహసీల్దార్ సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాతా, శిశు మరణాలు తగ్గించాలి


గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ విద్యాసాగర్

కోవెలకుంట్ల: మాతా, శిశు మరణాల రేటును తగ్గించేందుకు వైద్యసిబ్బంది కృషి చేయాలని డాక్టర్ విద్యాసాగర్ సూచించారు. మండలంలోని రేవనూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో గురువారం పీఎంఎస్ఎంఏ కింద ఆయన గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మహిళలు గర్భం దాల్చినప్పటి నుంచి ప్రతినెలా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండి డాక్టర్ల సూచనలు, సలహాలు పాటిస్తే తల్లితోపాటు బిడ్డా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఆకుకూరలు, కూరగాయలు, పాలు, పండ్లు, గుడ్లు, తదితర పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ మహబూబ్ సుభానీ, హెల్త్ సూపర్‌వైజర్లు గిరిజ, ప్రభావతి, రాజశేఖర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండోరోజు కొనసాగిన విచారణ


వాచ్‌మెన్, వంట సిబ్బందిని విచారిస్తున్న ఏఎస్‌డబ్ల్యూ దిలీప్‌బాషా

బనగానపల్లెరూరల్: స్థానిక ఎస్సీ బాలికల వసతి గృహంలో విధులు నిర్వహించే వాచ్‌మెన్, వంట చేయు సిబ్బందిని బనగానపల్లె డివిజన్ సహాయ సాంఘిక సంక్షేమ శాఖ అధికారి(ఏఎస్‌డబ్ల్యూఓ) దిలీప్‌బాషా రెండోరోజు గురువారం విచారణ చేశారు. బుధవారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి విద్యార్థినులు, తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిని విషయం తెలిసిందే. విద్యార్థినులు వార్డెన్‌పై పెద్దఎత్తున ఫిర్యాదు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ మేరకు ఎంపీడీ శివరామయ్య, ఏఎస్‌డబ్ల్యూఓ దిలీప్‌భాషాలు బుధవారం రాత్రి వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థిలను ఫిర్యాదులు స్వీకరించారు. ఇందులో భాగంగా గురువారం వాచ్‌మెన్, వంట సిబ్బందిని కూడా విచారించిన ఏఎస్‌డబ్ల్యూఓ దిలీప్‌బాషా నివేదికలను ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

హోరాహోరీగా బండలాగుడు పోటీలు


బండలాగుడు పోటీలను ప్రారంభిస్తున్న గ్రామ సర్పంచ్ బంగారు జయచంద్ర

డోన్ రూరల్ : మండల పరిధిలోని మిద్దెపల్లిలో శ్రీ మిన్నెల్లా, మౌలిలి, ఖాశీం స్వాముల ఉరుసు సందర్భంగా గురువారం నిర్వహించిన న్యూ క్యాటగిరి ఎద్దులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి బండలాగుడు పోటీలు హోరాహోరీగా సాగాయి. మొత్తం 18జతల వృషబాలు పాల్గొన్న పోటీలను సర్పంచ్ బంగారు జయచంద్ర ప్రారంభించారు. అనంతపురం జిల్లా, పద్దెవడుగూరు మండలం, మేడిమాలపల్లి గ్రామానికి చెందిన తోట తిరుపాల్‌రెడ్డికి చెందిన వృషబాలు అత్యధికంగా లాగి మొదటి బహుమతి రూ. 40వేలను కైవసం చేసుకోగా రెండవ స్థానంలో నిలిచిన కర్నూలు జిల్లా, కోడుమూరు మండలం, కొత్తకోట గ్రామానికి చెందిన దుబ్బన్న వృషభాలు రూ. 30 వేలు గెలుచుకున్నాయి. నంద్యాల జిల్లా, బేంతచెర్ల మండలం, హుసేనాపురం గ్రామానికి చెందిన రామసుబ్బారెడ్డి వృషభాలు మూడు, నాలుగు స్థానాల్లో నిలిచి రూ. 20వేలు, రూ. 10, కైవసం చేసుకున్నాయి. ఐదవ బహుమతి రూ. 5 వేలను అనంతపురం జిల్లా, సోమలదొడ్డి గ్రామానికి చెందిన తోట వీరేషారెడ్డి వృషభాలు గెలుచుకున్నాయి. అదేవిధంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు హోరాహోరీగా సాగాయి. కార్యక్రమంలో వైఎస్ ఎంపీపీ ఎర్రిస్వామి, నాయకులు తిమ్మారెడ్డి, రామాంజినేయులు, విజేయుడు, గోవిండ్, పులి శేఖర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ

బేతంచెర్ల: పీఆర్‌టీయూ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా గురువారం ఆ సంఘం నాయకులు సుబ్బారెడ్డి, హరి కృష్ణ, ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు స్థానిక శేషారెడ్డి సీహెచ్‌సీలోని రోగులు, గర్భిణీలు, బాలింతలకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయలు హరి కృష్ణ, ప్రభాకర్ రావు, నాగ సుబ్బారెడ్డి ,ధనుంజయ,రమణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం పంపిణీ భేష్


రికార్డులను పరిశీలిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారి

నంద్యాల(అర్బన్): వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పౌష్టికాహార పంపిణీ బాగుందని ఫుడ్ సేఫ్టీ అధికారి కాశీంవలి తెలిపారు. నంద్యాల మండలం కొత్తపల్లె గ్రామ రెండవ అంగన్‌వాడీ కేంద్రంను గురువారం ఆయన అర్బన్ సీడీపీఓ చంద్రకళ, బండి ఆత్మకూరు సూపర్‌వైజర్ నజీరతో కలిసి పరిశీలించారు. కందిపప్పు, పాలు, గుడ్లు, తదితర వాటి పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో చేపడుతున్న పౌష్టికాహారం పంపిణీ బాగుందంటూ కితాబిచ్చారు. చిన్నారులు, తల్లులకు అందిస్తున్న పౌష్టికాహారంలో లోపాలు లేకుండా చూసుకోవాలని సూచించారు.

శ్రీమౌలాలిస్వామి దర్గా అభివృద్ధికి కృషి


మౌలాలిస్వామికి ఫాతెహాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కుటుంబ సభ్యులు

బనగానపల్లె రూరల్: స్థానిక రవ్వకొండపై ఉన్న శ్రీ మౌలాలి స్వామి దర్గా అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆయన సతీమణి కాటసాని జయమ్మ, కుమారుడు కాటసాని ఓబులరెడ్డిలు శ్రీ మౌలాలిస్వామి ఉర్సు సందర్భంగా మూ దున్నర కేజీల వెండితో తయారు చేసిన గుర్రాన్ని మౌలాలిస్వామికి బహుకరించి మొక్కుబడి చెల్లించారు. ముందుగా స్వామి జెండా, వెండి గుర్రాన్ని ఊరేగింపుగా దర్గా వద్దకు భక్తిశ్రద్ధలతో కలిసి వారు తీసుకొచ్చారు. అనంతరం శ్రీ మౌలాలిస్వామికి ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించ వెండి గుర్రాన్ని సమర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో మౌలా లిస్వామి దర్గా స్థలం అక్రమణాలకు గురికావడంతో వాటిని తొలగించడం జరిగిందన్నారు.ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని, దర్గా అభివృద్ధికి అన్నివిధాలుగా సహకారం అందజేస్తామని హా మీ ఇచ్చారు.కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయ కులు సజ్జాద్, కార్పెంటర్ రాజా, అబ్బాస్, లియాఖత్, సాఫ్‌జాన్, డ్రైవర్ అబ్బాస్, ఎవరెస్టుబాబు, హాజీ, ముర్తుజా, డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, జిన్నా మాబుసా, మహబూబ్‌వలి, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి


రైతులతో మాట్లాడుతున్న ఏఓ సుబ్బారెడ్డి

బనగానపల్లె: రైతులు అధిక దిగుబడులు సాధించేందుకు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలని ఏఓ సుబ్బారెడ్డి సూచించారు. మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో గురువారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పంటల సాగుపై ఏఓ రైతులకు సూచనలు చేవారు. అదేవిధంగా పాతపాడు,యాగంటిపల్లెలో ఆర్‌బీకేలను సందర్శించి పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, రైతులు పాల్గొన్నారు.